ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
వనపర్తి
జిల్లా వార్తలు
ఆదివారం 25 ఫిబ్రవరి 2024
ఉష్ణోగ్రతలు గరిష్ఠం : 33.0 । కనిష్ఠం : 22.0



టికెట్ పోరు ఉధృతం

- నాగర్‌కర్నూల్ ఎంపీ స్థానం కోసం కాంగ్రెస్‌లో పోటాపోటీ
- మల్లు రవి రాజీనామా ప్రకటనతో రాజకీయ వేడి
- టికెట్ ఆశిస్తున్నవారిలో సంపత్ కుమార్, మందా జగన్నాథ్ కూడా..
- నియోజకవర్గాల్లో పార్టీ నాయకుల సమావేశాలు
- మహబూబ్‌నగర్ అభ్యర్థిగా ఇప్పటికే వంశీచంద్‌రెడ్డి ఖరారు



మందా జగన్నాథ్

మహబూబ్‌నగర్/నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ల కోసం పోటాపోటీ నెలకొంది. ఇప్పటికే కోస్గి సభలో మహబూబ్‌నగర్ అభ్యర్థిగా సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి పేరును సీఎం రేవంత్‌రెడ్డి ఖరారు చేశారు. ఏఐసీసీ నుంచి జబితా రావడమే మిగిలి ఉంది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో రెండు పార్లమెంట్ నియోజకవర్గాలు ఉండగా.. వీటి పరిధిలో 14 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఏడు నియోజకవర్గాలకు ఒక పార్లమెంట్ స్థానం ఉంది. చల్లా వంశీచంద్ రెడ్డి పేరును ఖరారు చేసిన నేపథ్యంలో ఇక మిగిలి ఉన్నది నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం మాత్రమే. ఈ స్థానం కోసం ఎక్కువ మంది ఆశావహులు పోటీ పడుతున్నారు. మొదటి నుంచీ డాక్టర్ మల్లు రవి ఈ స్థానం నుంచి ఎంపీగా పోటీ చేస్తారనే భావన ఉంది. గతంలో ఆయన ఇక్కడి నుంచి ఒకసారి ఎంపీగా కూడా గెలిచారు. ప్రస్తుతం టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా ఉన్న ఆయన్ను ఇటీవల ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియమించారు. దీంతో ఆయనకు బదులు.. వేరొకరికి ఎంపీ టికెట్ ఇస్తారనే ప్రచారం జరిగింది. ఈ స్థానం నుంచి మరో ఇద్దరు నాయకులు టికెట్ ఆశిస్తుండటం ఇందుకు కారణంగా చెప్పొచ్చు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అలంపూర్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమిపాలైన ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ సంపత్‌కుమార్, ఎన్నికల ముందు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీ డాక్టర్ మంద జగన్నాథ్ కూడా ఈ టికెట్ ఆశిస్తున్నారు. అయితే ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గం కావడంతో ఎవరికి టికెట్ ఇస్తారనే విషయంలో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ప్రకారం ఒక పదవిలో ఉన్నవారు మరొక పదవికి పోటీ పడకూడదనే నిబంధన ఉంది. దాంతో మల్లు రవికి టికెట్ ఇవ్వకూడదని మందజగన్నాథ్, సంపత్‌కుమార్ అధిష్టానం వద్ద తమ వాదనలు వినిపించారని తెలుస్తోంది. మరోవైపు బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక నిర్బంధాలను ఎదుర్కొని కాంగ్రెస్ పక్షాన నిలబడిన మల్లు రవికే ఎంపీ టికెట్ ఇవ్వాలని ఆయనకు మద్దతుగా నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి, వనపర్తి శాసన సభ్యులు కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, చిక్కుడు వంశీకృష్ణ, కశిరెడ్డి నారాయణరెడ్డి, మెఘారెడ్డిలు అధిష్ఠానానికి లేఖలు పంపించారు. ఎంపీగా పోటీ చేయడానికి తన ఢిల్లీ అధికార ప్రతినిధి పదవి అడ్డంకి అయితే దానికి రాజీనామా చేస్తానని, ఇప్పటికే రాజీనామా లేఖను సీఎం రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీకి అందజేశానని మల్లురవి ప్రకటించి రాజకీయ వేడిని రగిలించారు. దాంతో నాగర్‌కర్నూల్ టికెట్ విషయంలో అధిష్ఠానం ఎలాంటి చర్యలకు పూనుకుంటుందో వేచి చూడాలి.





మల్లురవి

ఎవరి బలం ఎంత?

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో అభ్యర్థులకు టికెట్ల కేటాయింపు, సమావేశాలు, వ్యూహాలు, ఎత్తుగడల్లో డాక్టర్ మల్లు రవి కీలకంగా వ్యవహరించారు. అన్ని బహిరంగ సభలను తానే ముందుండి నిర్వహించారు. ఈ సమయంలోనే మల్లు రవి ఎంపీగా పోటీ చేయడం ఖాయమనే అభిప్రాయం అందరిలో వ్యక్తమైంది. ఢిల్లీ అధికార ప్రతినిధి పదవి దక్కిన తర్వాత కూడా ఆయా నియోజకవర్గాల సమావేశాల్లో పాల్గొన్న మల్లు రవి.. తన పదవి ఎంపీగా పోటీ చేయడానికి అడ్డంకి కాదని చెప్పారు. అలాగే ప్రస్తుతం గెలిచిన ఎమ్మెల్యేల మద్దతు కూడా ఆయనకు ఎక్కువగా ఉండటం, సమావేశాల్లో ఆయనకు టికెట్ ఇవ్వాలని తీర్మానాలు చేయడం, గతంలో ఒకసారి ఎంపీగా పని చేసిన అనుభవం ఉండటం, నియోజకవర్గ వ్యాప్తంగా అందరికీ సుపరిచితుడు కావడం కలిసొచ్చే అంశంగా చెప్పొచ్చు. డాక్టర్ సంపత్‌కుమార్ గత ఎన్నికల్లో అలంపూర్ నుంచి ఓటమి చెందడంతో నాగర్‌కర్నూల్ ఎంపీ టికెట్ ఆశిస్తున్నారు. ఆయన ఏఐసీసీ కార్యదర్శిగా ఉండటం, నియోజకవర్గంలో మెజారిటీ ఓట్లు ఉన్న ఎస్సీ మాదిగ సామాజికవర్గం తనకు బలం అవుతుందని ఆశిస్తున్నారు. డాక్టర్ మందా జగన్నాథ్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నుంచి నాలుగుసార్లు ఎంపీగా గెలవడం వల్ల ఆయన నియోజకవర్గంలో సుపరిచితుడు. గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పటికీ.. ఎన్నికల సమయంలో ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి పదవికి రాజీమానా చేసి, కాంగ్రెస్‌లో చేరారు. చేరిక సమయంలో తనకు ఎంపీ టికెట్ హామీ ఉందని, కచ్చితంగా బరిలో ఉంటానని ఇప్పటికే జగన్నాథ్ ప్రకటించారు. మరి పార్టీ అధిష్ఠానం టికెట్ విషయంలో ఎలాంటి స్పష్టత ఇస్తుందో వేచిచూడాలి. ఎవరికి టికెట్ ఇచ్చినా.. ఒకరికి పార్టీలో కీలక పదవి, మరొకరికి అధికార ప్రతినిధి లేదా ప్రభుత్వంలో నామినేటెడ్ పదవి ఇచ్చే అవకాశం ఉంది.

నియోజకవర్గాల్లో సమ్మేళనాలు..

మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో గత అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని చోట్లా కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాధించారు. ఈ పార్లమెంట్ ఇన్‌చార్జిగా సీఎం రేవంత్‌రెడ్డి ఉండటంతో లోక్‌సభ స్థానం గెలుపు నల్లేరుపై నడకే అవుతుందని అక్కడి నాయకులు భావిస్తున్నారు. టికెట్ రేసులో ఉన్న సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచంద్ రెడ్డి.. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలను సంఘటితం చేసుకుని పాలమూరు న్యాయ యాత్ర పేరుతో పర్యటిస్తున్నారు. ఇక్కడ ఒకరిద్దరు టికెట్ ఆశిస్తున్నారని ప్రచారం జరిగినప్పటికీ అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి స్థానాన్ని వదులుకోవడం, జాతీయ స్థాయిలో వంశీకి పట్టుండటంతో తన పేరును ఖరారు చేయించుకున్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఐదు చోట్ల కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగా, రెండు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ గెలుపొందింది. అసెంబ్లీలో చతికిలపడిన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎవరు పోటీ చేస్తారనే విషయంలో స్పష్టత లేదు. కాంగ్రెస్ నుంచి మాత్రం ప్రధానంగా ముగ్గురు టికెట్ ఆశిస్తున్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయోత్సవ సమ్మేళనాల పేరుతో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇప్పటికే సమావేశాలు నిర్వహిస్తున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలో సమావేశాలు జరుగుతుండగా.. ఒక్క వనపర్తి నియోజకవర్గం మినహా మిగతా అన్నిచోట్లా డాక్టర్ మల్లు రవితోపాటు డాక్టర్ సంపత్‌కుమార్, డాక్టర్ మంద జగన్నాథ్ హాజరవుతున్నారు. కల్వకుర్తిలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మల్లు రవి.. తన పదవిని వదులుకుంటానని ప్రకటించి, జడ్చర్లలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ మేరకు స్పష్టత ఇచ్చారు.



సంపత్ కుమార్

సల్లంగ చూడు జములమ్మ తల్లీ..

- ఘనంగా పౌర్ణమి వేడుకలు
- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు



పౌర్ణమి వేడుకలకు హాజరైన భక్తులు



అమ్మవారికి పట్టు వస్త్రాలు తీసుకెళుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి దంపతులు

గద్వాల ఫిబ్రవరి 24: నిండు పౌర్ణమిలో జములమ్మ దేవత రూపం భక్తులను కనువిందు చేసింది. ఆలయంలో శనివారం పౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. అర్ధరాత్రి నాలుగు గంటలకు కృష్ణానది నీటిని తెచ్చారు. ఆర్చి గేటు నుంచి 108 కలశాలతో ఊరేగించారు. అనంతరం గంగా జలంతో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. తెల్లవారుజామున గద్వాల ఎమ్మెల్యే దంపతులు కృష్ణమోహన్ రెడ్డి, బండ్ల జ్యోతిలు అమ్మవారికి పట్టువస్త్రాలను అందించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్‌పర్సన్ కుర్వ గాయత్రి, ఈవో పురేందర్‌కుమార్ వారిని సత్కరించి, తీర్థ ప్రసాదాలను అందించారు. ఆ తర్వాత జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య దంపతులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి దంపతులు ఆలయానికి వచ్చారు. వారికీ ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. శేషవస్త్రంతో సత్కరించారు. అనంతరం భక్తుల దర్శనానికి అవకాశం కల్పించారు. గర్భ గుడిలో అమ్మవారిని చూసి భక్తజనం పరవసించి పోయారు. జములమ్మ తల్లీ కరుణించవమ్మా.. అంటూ ఊగిపోయారు. భైండ్లవారి సవ్వడి, డప్పు వాయిద్యాల చప్పట్లు, మహిళల పూనకంతో పరిసర ప్రాంతాలు మారుమోగాయి. మూడు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ఉదయం నుంచి సాయంత్రం వరకు దాదాపు 50 వేలకుపైగా అమ్మవారిని దర్శించుకున్నట్లు ఆలయ చైర్‌పర్సన్ కుర్వ గాయత్రి, ఈవో పురేందర్‌కుమార్ తెలిపారు.

అమ్మవారికి పల్లకీ సేవ

పౌర్ణమి వేడుకల సందర్భంగా సాయంత్రం అమ్మవారికి పల్లకీ సేవ నిర్వహించారు. జనసందోహం మధ్య ఉత్సవ మూర్తులను పల్లకీ సేవలో ఆసీనులు చేయించారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. పల్లకీ సేవను భక్తులు అధిక సంఖ్యలో హాజరై తిలకించారు. కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు అభిలాష్, ఓంప్రకాష్ కాంమ్లే, ఉద్యోగులు మురళీధర్‌రెడ్డి, సంజీవరెడ్డి, రవిప్రకాష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

జడ్చర్ల, ఫిబ్రవరి 24: జడ్చర్ల శివారులోని మిషన్ భగీరథ కార్యాలయం సమీపంలో ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో వనపర్తి జిల్లా చిట్యాల గ్రామానికి చెందిన పసుపాల చంద్రశేఖర్(35) శనివారం మృతి చెందాడు. చంద్రశేఖర్ జడ్చర్లలో నివాసం ఉంటూ పోలేపల్లి సెజ్‌లోని ఓ ఫార్మ పరిశ్రమలో ఉద్యోగం చేస్తున్నాడు. రోజులాగే శనివారం విధులు ముగించుకుని జడ్చర్లకు బైక్‌పై వస్తుండగా వెనుక నుంచి వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. అతను రోడ్డుపై పడిపోయాడు. అతడి మీద నుంచి ఆ వాహనం వెళ్లడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు విచారణ చేస్తున్నారు.

చిన్నన్నకు పెద్దపీట..

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా నియామకం
- ఇచ్చిన మాట ప్రకారం పదవి ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి



వనపర్తిలో సంబురాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



చిన్నారెడ్డి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): సీఎం రేవంత్‌రెడ్డి.. మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డికి పెద్దపీట వేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి టికెట్ వచ్చి.. చివరి నిమిషంలో చేజారడంతో.. అప్పట్లోనే చిన్నారెడ్డికి ఉన్నత పదవి ఇస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్‌గా నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నారెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా.. నాలుగుసార్లు వనపర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఒకసారి రాజశేఖర్ రెడ్డి కేబినెట్‌లో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. పార్టీలో ఏఐసీసీ కార్యదర్శిగా ఉండగా.. పలు రాష్ట్రాలకు ఎన్నికల ఇన్‌చార్జిగా కూడా వ్యవహరించారు. పార్టీలో పట్టు ఉండటం, సౌమ్యుడిగా పేరుండటంతో ఆయనకు మంచి పదవి వస్తుందని అందరూ ఆశించారు. ముందుగా ఎమ్మెల్సీ పదవి లేదా రాజ్యసభ ఎంపీ వరిస్తుందని భావించగా.. తాజాగా ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ పదవిని కట్టబెట్టారు. ఇదిలా ఉంటే రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రణాళిక సంఘం ఉపాధ్యక్ష పదవి వనపర్తి నియోజకవర్గానికి దక్కడం ఇది రెండోసారి. 2014 నుంచి 2018 వరకు ఈ పదవిలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి బాధ్యతలు నిర్వహించగా.. తాజాగా చిన్నారెడ్డికి ఈ పదవి దక్కింది. కేబినెట్ మంత్రి స్థాయిలో చిన్నారెడ్డికి ప్రొటోకాల్ లభించనుంది. దాంతో పార్టీ శ్రేణులు సంబురాల్లో చేసుకుంటున్నారు.

రెండు వర్గాలుగా శ్రేణులు..

అసెంబ్లీ ఎన్నికల సమయంలో చిన్నారెడ్డి పేరును తొలగించి.. ప్రస్తుత ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి కాంగ్రెస్ అధిష్ఠానం టికెట్ కేటాయించింది. అయితే అప్పటికే కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు చిన్నారెడ్డిపై అసమ్మతి రాగం ఎత్తుకొని, మేఘారెడ్డి శిబిరానికి చేరుకున్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొంతమంది సీనియర్ నాయకులు తిరిగి చిన్నారెడ్డి శిబిరానికి చేరారు. నాయకులు, కార్యకర్తలు మాత్రం రెండు వర్గాలు విడిపోయారు. పలు సందర్భాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే మేఘారెడ్డి నిర్వహించిన సమావేశాలకు చిన్నారెడ్డి స్థానికంగా ఉండి కూడా డుమ్మా కొట్టారు. కొత్త, పాత నాయకులు చాలామంది మేఘారెడ్డి వర్గంలో ఉండగా.. కొంతమంది చిన్నారెడ్డికి మంచి పదవి వస్తుందన్న ఆశతో ఆయన వెంటే నిలిచారు. పలు సందర్భాల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి కూడా తన గెలుపులో సహకరించిన కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందని ప్రకటించి, ఇతర పార్టీల నుంచి చేరికలను ప్రోత్సహించ లేదు. ప్రస్తుతం చిన్నారెడ్డికి పదవి రావడంతో.. ఆయన ఇతర పార్టీల నుంచి చేరికలను ప్రోత్సహిస్తారా? లేక ఎమ్మెల్యే నిర్ణయం మేరకు పార్టీలో ఉన్నవారికే ప్రాధాన్యం ఇచ్చుకుంటూ కలిసి ముందుకు సాగుతారా? అనేది వేచిచూడాలి.

శ్రేణుల సంబురాలు

వనపర్తి టౌన్: చిన్నారెడ్డికి ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి రావడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్, అంబేడ్కర్ చౌరస్తాలో బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. నృత్యాలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అక్తర్, ఖమ్మర్ మియా, కిరణ్‌కుమార్, యాదయ్య, కదిరె రాములు, ధనలక్ష్మి, కోట్ల రవి, చీర్ల జనార్ధన్, సత్యారెడ్డి, అనిస్, ఎండీ బాబా, అబ్దుల్లా, జానంపేట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

- ఖిల్లాఘనపురంలో పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సంబురాలు చేసుకున్నారు.

ఆన్‌లైన్ ఇసుక కోసం.. నిరీక్షణ

- బంద్ అయిన సైట్
- ఇసుక లేక నిలిచిన నిర్మాణాలు
- జిల్లాలో పెరుగుతున్న డిమాండ్
- మూడు నెలల కిందట బుక్ చేసుకున్న వారికి ఇప్పుడు సరఫరా
- కొందరు ట్రాక్టర్ యజమానుల అదనపు వసూళ్లు
- ఇదివరకు పోల్కంపల్లి, వర్నె, కోయిలకొండ వాగులకు అనుమతి



ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి కోయిలకొండ వాగు నుంచి తీసుకెళ్తున్న ఇసుక(ఫైల్)

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 24: ఇసుక కొరతతో నిర్మాణ రంగం కుదేలవుతోంది. ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా రెండు నెలల పాటు ఇసుక అక్రమ రవాణాను నియంత్రించారు. ఫిల్టర్ ఇసుక కూడా పూర్తిగా బంద్ అయ్యింది. దీంతో ఇసుక లేక నిర్మాణాలు ఆగిపోయాయి. కొందరు ఇసుకకు బదులు డస్ట్ వేసి, నిర్మాణాలు చేసుకుంటుండగా, మరికొందరు పనులు నిలిపేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇస్తున్న ఆన్‌లైన్ ఇసుకకు డిమాండ్ పెరుగుతోంది. రెండు నెలల కిందట బుక్ చేసుకున్న ఇసుకకు ఇటీవల అనుమతులు ఇవ్వడంతో మూడు రోజుల క్రితం వరకు సరఫరా చేశారు. మళ్లీ సైట్ బంద్ చేయడంతో ఎప్పుడు ఓపెన్ అవుతుందా అని వినియోగదారులు నిరీక్షిస్తున్నారు. ఇసుకకు ఉన్న డిమాండ్‌ను బట్టి కొందరు ట్రాక్టర్ యజమానులు కస్టమర్లతో బేరమాడుతున్నారు. ఆన్‌లైన్ చెల్లింపులకు అదనంగా ఆఫ్‌లైన్‌లో ఇంత ఇస్తేనే మీకు ఇసుక సరఫరా చేస్తామని, లేదంటే రిజెక్ట్ చేస్తామని బెదిరిస్తుండటంతో రూ.500 నుంచి రూ.800 అదనంగా చెల్లిస్తున్నారు.

అదనపు వసూళ్లతో బెంబేలు

ఆన్‌లైన్ ద్వారా ట్రాక్టర్ ఇసుక రావాలంటే వినియోగదారులకు రూ.4,000 నుంచి రూ.5,000 వేలు ఆన్‌లైన్ ద్వారా ఖర్చు అవుతుంది. ఇదే భారం అనుకుంటే.. కొందరు ట్రాక్టర్ యజమానులు అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇసుక ఏ రోజు ఎవరికి పంపాలో ట్రాక్టర్ యజమానితోపాటు డబ్బులు చెల్లించిన వినియోగదారుడికి ఉదయం 9:30 గంటలకు కార్యాలయం నుంచి ఫోన్‌కు మెసేజ్ వెళ్తుంది. ఈ మెసేజ్‌లో ట్రాక్టర్ యజమాని, వినియోగదారుడి ఫోన్ నెంబర్లు ఉంటాయి. ట్రాక్టర్ యజమాని లేదంటే వినియోగదారుడు ఫోన్ చేసుకుంటారు. వినియోగదారుడు లోకేషన్‌లో ఉన్నారు అంటే ఇద్దరూ మాట్లాడుకుని అప్పటికే వచ్చిన ఫోన్ మెసేజ్‌ను అక్సెప్ట్ చేస్తున్నట్లు ఓకే చేయగానే ఓటీపీ నెంబర్ వస్తుంది. దాంతో వారికి ఇసుక సరఫరా చేయాలని టోకెన్ వస్తుంది. కాగా ఇక్కడే కొంతమంది ట్రాక్టర్ యజమానులు వినియోగదారులతో బేరం ఆడుతున్నారన్న ఆరోపణలున్నాయి. మీ వద్దకు రావాలంటే రోడ్డు సరిగా లేదని, సందులు తిరగాలని, దూరం ఎక్కువగా ఉండటంతో గిట్టుబాటు కాదని చెబుతున్నారని తెలుస్తోంది. అప్పటికే ఇసుక కోసం ఎదురు చూస్తున్న వినియోగదారుడు ఎంతో కొంత ఎక్కువ ఇచ్చుకుంటామని చెబుతుండటంతో రూ.500 నుంచి రూ.800 అదనంగా ఇచ్చేందుకు అంగీకారం చేసుకుంటేనే ఇసుక తెచ్చేందుకు అంగీకరిస్తున్నారన్న ఫిర్యాదులు ఉన్నాయి. ఇసుక బుక్ చేసుకున్న యజమాని రిజెక్ట్ చేస్తే అతని తర్వాత వెయిటింగ్‌లో ఉన్న మరో కస్టమర్ మెసేజ్ వెళ్తుంది. రిజెక్ట్ అయిన వారికి మళ్లీ ఎప్పుడు వస్తుందో తెలియదు. దాంతో గత్యంతరం లేక ఎక్కువ డబ్బులు ఇచ్చేందుకు అంగీకరిస్తున్నారని తెలుస్తోంది. అయితే ట్రాక్టర్ యజమానులు మాత్రం తాము అదనంగా వసూలు చేయడం లేదని, కస్టమర్ మీసేవలో బుక్ చేసుకునేటప్పుడు ఒక లోకేషన్ చూయించి ఇసుక మాత్రం మరో లోకేషన్‌లో వేయాలని చెప్పినపుడు మాత్రం తమకు దూరం పెరుగుతున్నందున ఆ పెరిగే దూరానికి అదనంగా చెల్లింపులు చేయాలని కోరుతున్నామని అంటున్నారు. ఇందులో తమ బలవంతం ఏమీ ఉండదని చెబుతున్నారు.

జిల్లాలో మూడు చోట్ల నుంచి..

మహబూబ్‌నగర్ జిల్లాలో అడ్డాకుల మండలం కన్మనూరు, మూసాపేట మండలం పోల్కంపల్లి, కోయిలకొండ మండల కేంద్రం, సూరారం గ్రామాల నుంచి ఆన్‌లైన్ ఇసుకకు ఇదివరకు అనుమతి ఇచ్చారు. సైట్ ఓపెన్ అయినప్పుడు మీ సేవా కేంద్రాలకు వెళ్లి ఏ వాగు నుంచి ఇసుక కావాలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. వాగు నుంచి ఎక్కడికి సరఫరా చేయాలో లోకేషన్ ఇవ్వాలి. దాని ప్రకారం కిలో మీటర్ల లెక్కన చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. ఇసుక నింపే లేబర్‌కు రూ.300, ట్రాక్టర్‌కు కిలో మీటర్‌కు రూ.70 చెల్లించాల్సి ఉంటుంది. కిలో మీటర్‌కు రూ.50 చొప్పున ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. దీనివల్ల ప్రభుత్వానికి మంచి ఆదాయం సమకూరనుంది. మహబూబ్‌నగర్‌కు కన్మనూర్ నుంచి ఇసుక రావాలంటే ఒక ట్రాక్టర్‌కు రూ.5,200 ఖర్చవుతుంది. అదే పోల్కంపల్లి వాగు నుంచి అయితే రూ.4,000, కోయిలకొండ నుంచి అయితే రూ.3,500 నుంచి రూ.3,800 వరకు వ్యయం అవుతోంది. ఒక ట్రాక్టర్‌కు మూడు క్యూబిక్ మీటర్ల ఇసుక వస్తుంది.

ఎదురు చూపులు

ప్రస్తుతం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇసుక సరఫరా నిలిచిపోవడంతో నిర్మాణాలు చేసుకునే వాళ్లు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం ఆన్‌లైన్ ద్వారానైనా ఇసుక సరఫరా చేయాలని కోరుతున్నారు. ఇసుక కొరత కారణంగా చాలా బుకింగ్‌లు నిలిచిపోయాయని అంటున్నారు. చాలామంది సైట్ ఎప్పుడు ఓపెన్ అవుతుందా అని మీ సేవా కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు.



వాగులో తవ్వుతున్న ఇసుక(ఫైల్)

ఉత్సవాల వేళ.. విద్యుత్ కాంతుల శోభ



మహబూబ్‌నగర్ జిల్లా మన్యంకొండ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం అర్ధరాత్రి నిర్వహించిన రథోత్సవంలో భక్తులు వేలాదిగా పాల్గొన్నారు. ఉత్సవాల నేపథ్యంలో ఆలయం విద్యుత్ లైట్ల వెలుతురులో ధగధగలాడుతోంది. పున్నమి వెలుగుల్లో ఆలయ శోభ ద్విగుణీకృతమైంది. ఈ దృశ్యాన్ని 'ఆంధ్రజ్యోతి' క్లిక్ మనిపించింది.
- ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటో గ్రాఫర్, మహబూబ్‌నగర్



సంధ్య 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45	రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 2.15,6.15,9.15	ప్రశాంత్ 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 2.00,6.00,9.00	సుష్మ70 ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 2.00,6.00,9.00	స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటెదాన్ 11.15,6.15,9.00


ఏసియన్ సత్యం - అమీర్‌పేట్ 11.00,1.50,7.30,10.15	PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 11.15,8.00	సినీ ప్లానెట్ - కొంపల్లి 1.55,7.25,10.20
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.40pm	PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.30,7.50	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,1.50,7.40,10.40
AMB ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.45,1.30,7.45,10.35	PVR ఎస్2 నోవు - మల్లాపూర్ 1.00,10.10	రాధిక - కాప్రా 11.05,7.40,10.45
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.30,7.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.40,10.00	ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.55,7.35,10.30
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 11.00,8.00	సినిమాస్ - బాలానగర్ 1.40,10.50	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15,9.00
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.10,8.00	సినిమాస్ - చందానగర్ 1.40,10.00	జె.పి.సినిమాస్ - చందానగర్ 11.05,1.35,4.50,7.45,10.40
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 5.00,10.40	లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.35,8.00	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 11.05,1.55,4.30,7.40,10.40
INOX అశోకా - కూకట్‌పల్లి వై జంక్షన్ 5.00,10.40	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.35,8.00	లక్ష్మీకళ - మూసాపేట్ 11.40,6.30,9.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.55,8.10	మూవీటైమ్ - అమీర్‌పేట 11.15,4.30,10.00	ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.10,1.55,7.40,10.35
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.45,8.00,10.45	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 11.30,2.30,10.40	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.15
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 1.35,8.00	స్కైమాల్ - సనత్‌నగర్ 10.30,7.15	షా షహెన్‌షా - చింతల్ 2.45,9.45
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.55,8.05	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.45,4.55	జిపిఆర్ - కూకట్‌పల్లి 10.30,7.15,10.15
PVR గలేరియా - పంజాగుట్ట 1.25,8.10	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 11.30,5.10,10.45	మూవీమ్యాక్స్ - మౌలాలి 11.00am
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.30,8.10	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 5.05,10.40	
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.25,10.30	Cinepolis సుధా - శాలిబండ 12.00,5.15,10.30	
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.30,10.55	Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 5.40,11.15	
	టివోలి - సికింద్రాబాద్ 4.50pm	
	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45,7.30	

జెమిని కాంప్లెక్స్ - వరంగల్ | ఎస్2 70 - వరంగల్ | శ్రీదేవి ఎ/సి - హన్మకొండ | శ్రీనివాస - కరీంనగర్ | ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | వినోద 70ఎంఎం - ఖమ్మం | తిరుమల - మహబూబ్‌నగర్ | వెంకటేశ్వర - గద్వాల్ | విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ | తిరుమల - సూర్యాపేట | విష్ణురాం సినిమాస్ - కోదాడ | జెమిని - మంచిర్యాల | గీతా ఎ/సి - నిజామాబాద్ | దేవిమాల్ - నిజామాబాద్ | జీవన్‌రెడ్డి మాల్ - ఆర్మూర్ | పూరణ్ 70ఎంఎం - రాయచూర్

GEETHA FILM DISTRIBUTORS

'తెలంగాణ భూదాన్ బోర్డు ఏర్పాటు చేయాలి'

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 24 : తెలంగాణ భూదాన్ బోర్డును ఏర్పాటు చేసి అన్యాక్రాంతమైన భూదాన భూములను కాపాడాలని సర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.శంకర్‌నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో సర్వోదయ మండలి జిల్లా అధ్యక్షుడు గిరిప్రసాద్ అధ్యక్షతన మహాసభలు నిర్వహించారు. సమావేశంలో సర్వోదయ మండలి జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం భూదాన్ బోర్డును రద్దు చేసి భూదాన్ భూములను ఇష్టానుసారంగా అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం తక్షణమే భూదాన్ బోర్డును పునరుద్ధరించి నిజమైన లబ్దిదారులకు భూదానం పంపిణీ చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సర్వోదయ మండలి నూతన జిల్లా అధ్యక్షుడు గిరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, ఉపాధ్యక్షులు లక్ష్మీపతి, రాము యాదవ్, నాగయ్య, కార్యదర్శులు లక్ష్మీనారాయణ, గోపాల్, వెంకటేష్, సభ్యులు ఈశ్వర్, వెంకటేష్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



RAMAKRISHNA MUKTA A2 CINEMAS 35 MM, Abids. | AMB Gachibowli. | PRASADS Necklace Road.
AAA Ameerpet | INOX GVK One Mall | Parmeshwari Mall | GSM Mall | Necklace Road | Ashoka.
PVR Inorbit Mall - Cyberabad | Sujana Forum Mall - Kukatpally | Icon Hitech - Madhapur | Next Galleria Mall -Panjagutta | Irrum Manzil Mall | Moosaram Bagh | Central Mall - Panjagutta | RK Mall - Banjara Hills| Antrium Mall - Gachibowli | Priston Mall - Gachibowli.
cinépolis LuLu Mall - Kukatpally | Mantra Mall - Attapur Sudha - Shah Alibanda | DSL Mall - Uppal
MOVIE MAX AMR, ECIL Secunderabad | MOVIETIME Gachibowli | Ameerpet Sky Mall - Sanathi Nagar
ASIAN Cineplanet - Kompally MCube Mall, Attapur | TIVOLI Secunderabad.
MIRAJ CINEMAS Shalini Sivani - Dilsukh Nagar| Malkajgiri Bala Nagar | Chandan Nagar | Miya Pur | PVR S2 Cinemas - Mallapur
TARAKARAMA Kachiguda. | VENKATRAMANA Kachiguda. | PRIYA THEATRE Mallapalli.
METRO THEATRE - Bahadurpura| and other cinemas

మార్చి 1న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్	PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	జిఎస్ఎమ్ - మదీనగూడ
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	PVR గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
సినీ ప్లానెట్ - కొంపల్లి	PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR పివిఆర్ - ముసారాంబాగ్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	మరియు మీ అభిమాన థియేటర్లలో

NTR CINEMAS 9030161717

SUPER HIT నేడే చూడండి




సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - అబిడ్స్ 6.00,9.15

సత్యం - అమీర్‌పేట్ 1.35pm	PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.35pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.20pm	PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 4.20pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,7.25
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.10pm	PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.35pm	రాధిక - కాప్రా 4.15pm
ఎం.పి మాల్ - కాచిగూడ 1.40pm	PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 4.40pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.30pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 4.30pm	PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.20pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.25,7.15
నెక్లెస్ సత్య - కవాడిగూడ 4.45pm	PVR ఎస్2 నోవు - మల్లాపూర్ 3.50pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.20pm
అశోకా - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.35pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 3.40pm	లక్ష్మీకళ - మూసాపేట్ 6.15pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.30pm	సినిమాస్ - బాలానగర్ 3.40pm	సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.15,10.35
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.30pm	సినిమాస్ - చందానగర్ 3.40pm	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 6.00pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.20pm	మంత్రామాల్ - అత్తాపూర్ 4.05pm	షా షహెన్‌షా - చింతల్ 6.15pm
PVR గలేరియా - పంజాగుట్ట 4.50pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.15pm	జిపిఆర్ - కూకట్‌పల్లి 4.45pm

CONTACT NO: 6309706910

A NEW ERA BLOCKBUSTER నేడే చూడండి



సప్తగిరి 70 ఎంఎం- ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30	శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.00,2.00,6.00,9.00
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 6.00,9.00	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 6.30,9.30
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 6.30,9.30	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.30,2.30
తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,6.00	శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.30,9.30	శ్రీ రమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 6.15,9.15
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ	స్వప్న 70 ఎ/సి - కాటెదాన్ 11.00,6.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.15,11.55,8.10	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.25,10.25
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,7.30	సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.35,1.30,7.25
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.05,7.30	సినీ ప్లానెట్ - కొంపల్లి 4.15,10.35
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,4.40,7.20,10.50	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.45,7.15
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 11.00,10.50	ఏషియన్ రాధిక - కాప్రా 10.45,7.15
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.10,8.00	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,7.35
PVR గలేరియా - పంజాగుట్ట 11.05,4.30,11.00	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.40,4.25,10.30
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 2.20,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.50,10.50
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 11.00,8.00	సినిమాస్ - బాలానగర్ 1.50,7.50
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 2.45,8.00	సినిమాస్ - చందానగర్ 1.50,7.50
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.25,7.20	లక్ష్మీనరసింహ - మియాపూర్ 11.45,10.50
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 11.35,7.30	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 7.50,10.50
PVR ఎస్2 నోవు - మల్లాపూర్ 4.40,10.40	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 7.30,10.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.50,1.45,7.50	మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,1.30,7.30
ఎం.పి మాల్ - కాచిగూడ 10.00,4.30,10.50	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 10.00,2.30,8.00,10.45
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.30,7.30,10.30	స్కైమాల్ - సనత్‌నగర్ 1.15,7.15
నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.10,2.10,7.50	టివోలి - సికింద్రాబాద్ 5.00,10.40
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.10,2.10,7.50	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.50pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.40,7.50	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 2.10,7.45	షా షహెన్‌షా - చింతల్ 11.30,6.30
మంత్రామాల్ - అత్తాపూర్ 2.10,7.45	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.30,9.30
సుధా - శాలిబండ 2.40,7.55	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.10,7.45	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45,4.15,10.35

జెమిని కాంప్లెక్స్ - వరంగల్ | ఎస్2 70 - వరంగల్ | శ్రీదేవి ఎ/సి - హన్మకొండ | ఆదిత్య 70ఎంఎం - ఖమ్మం | ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | సాయికృష్ణ ఎ/సి - కరీంనగర్ | శ్రీనివాస - కరీంనగర్ | దేవిమాల్ - నిజామాబాద్ | సినిమాస్ 70 - ఆర్మూర్ | తిరుమల - మహబూబ్‌నగర్ | పరమేశ్వరి ఎ/సి - షాద్‌నగర్ | మల్టీప్లెక్స్ ఎ/సి - గద్వాల్ | విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ | తిరుమల - సూర్యాపేట | విష్ణురాం సినిమాస్ - కోదాడ | జెమిని - మంచిర్యాల | వెంకటేశ్వర 70 - నల్గొండ | విష్ణురూప 70 - కొత్తగూడెం | కృష్ణ కమలం - జనగాం | నారాయణ 70ఎంఎం - నిర్మల్ | ఈశ్వర్ మాల్ - సూర్యాపేట | వెంకటేశ్వర 70ఎంఎం - చాపెల్లి | పూరణ్ 70ఎంఎం - రాయచూర్

SUPER HIT నేడే చూడండి



లక్ష్మీకళ - మూసాపేట్ 11.30am	లక్ష్మీనరసింహ - మియాపూర్ 2.45pm
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.40pm	టివోలి - సికింద్రాబాద్ 4.40pm

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.50am	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 2.00pm	సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.45pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 5.00pm	ఎం.పి మాల్ - కాచిగూడ 1.50pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40am
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 8.50pm	జిఎస్ఎమ్ - మదీనగూడ 2.40pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.50pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 2.25pm	నెక్లెస్ సత్య - కవాడిగూడ 12.10pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.40pm
గలేరియా - పంజాగుట్ట 12.10pm	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.50pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45am
ఐకాన్ - హైటెక్‌సిటీ 6.00pm	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 3.05pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.20pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.40pm	మంత్రామాల్ - అత్తాపూర్ 5.40pm	సినిమాస్ - బాలానగర్ 8.15pm
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 1.50pm	సుధా - శాలిబండ 2.25pm	సినిమాస్ - చందానగర్ 8.15pm
అట్రియమ్ - గచ్చిబౌలి 5.40pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 3.10pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45pm
ఎస్2 నోవు - మల్లాపూర్ 1.30pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.55pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 7.30pm



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30	మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15	మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,6.15
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.10am	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 4.40pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 7.35pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.20pm	జిఎస్ఎమ్ - మదీనగూడ 1.50pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.00pm	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.40pm	సినిమాస్ - బాలానగర్ 10.50pm
ఆర్.కె. - బంజారాహిల్స్ 5.00pm	అశోకా - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.40am	సినిమాస్ - చందానగర్ 10.50pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 2.35pm	మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30am	లక్ష్మీనరసింహ - మియాపూర్ 5.00pm
గలేరియా - పంజాగుట్ట 5.00pm	మంత్రామాల్ - అత్తాపూర్ 2.50pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.40pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 11.00pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.40am	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,4.30
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.50pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30pm	టివోలి - సికింద్రాబాద్ 11.00am
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 7.45pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 4.25pm	జిపిఆర్ - కూకట్‌పల్లి 1.30pm
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 1.25pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.25pm	మూవీటైమ్ - అమీర్‌పేట 10.00pm
అట్రియమ్ - గచ్చిబౌలి 4.25pm	ఏషియన్ రాధిక - కాప్రా 1.35pm	మూవీమ్యాక్స్ - మౌలాలి 6.30pm
ఎస్2 నోవు - మల్లాపూర్ 1.30pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.35pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.35,4.30

లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట 11.30pm	వెంకటరమణ పద్మావతి 70 - కాచిగూడ 11.30 AM	నర్తకి 70ఎంఎం - అల్వాల్ 11.30,2.30,6.00,9.00
తాళ్కూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.00,2.15,6.15,9.15	సాయిపూజ 70ఎంఎం - సూరారం 11.00,2.00,6.00,9.00	మహేశ్వరి 70ఎంఎం - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00	వెంకటేశ్వర 70ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00	సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00	రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.30,2.30
SV సినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00	వెంకటసాయి 70ఎంఎం - కీసర 11.00,2.00,6.00,9.00	ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,9.00

వెంకటరామ - వరంగల్ | ఎస్2 - వరంగల్ | సాయిరాం ఎ/సి - ఖమ్మం | లక్ష్మి 70 - మహబూబాబాద్ | వెంకటేశ్వర 70 - దేవరకొండ | లక్ష్మీశ్రీనివాస - ములుగు | మహేశ్వరి - జహీరాబాద్ | మహేశ్వరి - సదాశివపేట | శ్రీనివాస ఎ/సి - సిద్దిపేట | వెంకటేశ్వర - మంచిర్యాల | కమల70ఎంఎం - భైంసా

SRI VIJAYA FILMS

SUPER HIT నేడే చూడండి



రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00am	తాళ్కూరి - ఇసిఐఎల్ 6.00pm	శ్రీరమణ 70 - అంబర్‌పేట 11.00am

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 5.10pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 5.25pm	మంత్రామాల్ - అత్తాపూర్ 1.25pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.10pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 5.05pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 5.20pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.25pm
PVR గలేరియా - పంజాగుట్ట 5.25pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 1.35pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 4.55pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.55am
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 1.30pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.40pm
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 5.00pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 7.15pm
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 1.55pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.00pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.30pm	సినిమాస్ - బాలానగర్ 1.00pm
PVR ఎస్2 నోవు - మల్లాపూర్ 10.35pm	సినిమాస్ - చందానగర్ 1.00pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 2.40pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15pm
ఎం.పి మాల్ - కాచిగూడ 10.40pm	మూవీటైమ్ - అమీర్‌పేట 2.00pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 7.35pm	టివోలి - సికింద్రాబాద్ 11.45am
నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.00pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.30pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.45pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.35pm

PVR ఎస్2 సినిమాస్ - వరంగల్ | PVR దేవి మాల్ - నిజామాబాద్ | PVR జీవన్‌రెడ్డి మాల్ - ఆర్మూర్ | పూరణ్ సినిమాస్ - రాయచూర్

విజయవంతమైన 3వ వారం



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.40,8.10	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 7.45pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.15pm	స్కైమాల్ - సనత్‌నగర్ 9.45pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.30pm	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.45pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00pm
మూవీటైమ్ - అమీర్‌పేట 9.45pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.25pm

GLOBAL CINEMAS LLP

BLOCKBUSTER ENTERTAINER
నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.15,6.00,9.15	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30

రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.45
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.30,10.30	సత్యం - అమీర్‌పేట్ 1.40,7.45,10.25
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.20,4.35,7.30,10.40	సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.50,10.25
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.05,10.30	సినీ ప్లానెట్ - కొంపల్లి 1.35,7.35
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.10,7.50,11.00	సినీస్క్వేర్ - ఉప్పల్ 4.25,10.20
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 2.00pm	ఏషియన్ రాధిక - కాప్రా 4.40,10.35
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00,11.00	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.35,10.25
PVR గలేరియా - పంజాగుట్ట 11.05,8.00	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.40,7.35
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 11.20,7.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 7.50pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.00,11.00	సినిమాస్ - బాలానగర్ 4.50pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 11.45,11.00	సినిమాస్ - చందానగర్ 4.50pm
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 2.00pm	లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.40pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 11.20,10.30	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.40pm
PVR ఎస్2 నోవు - మల్లాపూర్ 7.40pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.15,10.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 4.10,10.40	మూవీటైమ్ - అమీర్‌పేట 7.30pm
ఎం.పి మాల్ - కాచిగూడ 2.00pm	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 12.00,5.30
జిఎస్ఎమ్ - మదీనగూడ 5.00,10.30	స్కైమాల్ - సనత్‌నగర్ 4.00pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 2.20,7.50	టివోలి - సికింద్రాబాద్ 7.40pm
అశోకా - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.45,7.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 7.30,10.30
మంజీరా మాల్ - కూకట్‌పల్లి 4.30pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.15
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.30pm	షా షహెన్‌షా - చింతల్ 2.30,9.30
మంత్రామాల్ - అత్తాపూర్ 12.00,7.00	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.30,4.30,7.30,10.30
సుధా - శాలిబండ 4.25pm	
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 12.00,10.40	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40,7.40

విశ్వనాథ్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15	శ్రీకృష్ణ కమలం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.15,2.30,6.15,9.30	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30	BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15	అలంకార్ (ప్రతాప్) - బంజారాహిల్స్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	సూపర్ 70 ఎ/సి - బాలానగర్ 11.15,2.15,6.15,9.15	దినేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00	ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00	స్వప్న 70 ఎ/సి - కాటెదాన్ 11.00,2.15,6.00,9.15	వెంకటేశ్వర ఎ/సి - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00



సమ్మక్క గద్దె వద్ద మొక్కులు సమర్పిస్తున్న భక్తులు



ఆర్టీసీ బస్సుల్లో తిరుగు ప్రయాణమైన భక్తులు



ఆర్టీసీ ప్రాంగణానికి వెళ్తున్న భక్తులు



జంపన్నవాగులో పుణ్యస్నానమాచరించి తల్లులకు మొక్కుతున్న భక్తులు



చిన్నారికి జంపన్న జలాలతో పుణ్యస్నానం..



తిరుగుప్రయాణంలో బై బై చెప్తున్న భక్తులు

చివరి రోజూ.. అదే జోరు..

- చివరిరోజూ మేడారానికి పోటెత్తిన భక్తులు
- తల్లులను దర్శించుకున్న స్పీకర్
- ప్రశాంతంగా దేవతల వనప్రవేశం
- ముగిసిన నాలుగు రోజుల జాతర
- ఊపిరి పీల్చుకున్న అధికారులు

మేడారం, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): మేడారం జాతరకు చివరి రోజు కూడా భక్తులు లక్షల సంఖ్యలో తరలివచ్చారు. శనివారం సాయంత్రం తల్లులు వన ప్రవేశం చేయనుండడంతో వనదేవతలను దర్శించుకునేందుకు రాష్ట్రంలోని నలు మూలల నుంచి, అదేవిధంగా పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి భక్తులు భారీ ఎత్తున చేరుకున్నారు. దీంతో క్యూలైన్లన్నీ కిటకిలాడాయి. గద్దెల ప్రాంగణం ఇసుకవేస్తే రాలనంతగా భక్తులతో కిక్కిరిసి పోయింది.

తల్లుల వనప్రవేశం



తల్లుల వనప్రవేశం ప్రశాంతంగా జరిగింది. శనివారం సాయంత్రం 5 గంటలకు సమ్మక్కను ప్రధాన పూజారి కొక్కెర క్రిష్ణయ్య చిలుకలగుట్టకు, సారలమ్మను కాక సారయ్య కన్నెపెల్లికి, అలాగే గోవిందరాజులను కొండాయి, పగిడిద్దరాజును పూనుగొండ్లకు తరలించారు. దీంతో మేడారం మహాజాతర ముగిసింది.

ప్రముఖుల రాక

మేడారానికి శనివారం కూడా ప్రముఖుల తాకిడి కొనసాగింది. రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ సమ్మక్క, సారలమ్మను దర్శించి మొక్కులు చెల్లించారు. హెలిక్యాప్టర్ ద్వారా మేడారానికి చేరుకున్న ఆయనకు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ధనసరి అనసూయ స్వాగతం పలికారు. స్పీకర్ తొలుత తులాభారం ద్వారా ఎత్తు బంగారాన్ని సమర్పించారు. అనంతరం తల్లుల గద్దెల వద్దకు వెళ్లి పూజలు చేశారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ సైతం వనదేవతలను దర్శించుకున్నారు.

ధన్యవాదాలు తెలిపిన సీతక్క

జాతరను విజయవంతం చేయడానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, వివిధ శాఖల అధికారులకు మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు. జాతర ముగింపు సందర్భంగా శనివారం మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. జాతర నిర్వహణకు అత్యధిక నిధులు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ధన్యవాదాలు తెలిపారు. కలెక్టర్, ఎస్పీ, ఇతరశాఖల అధికారులను అభినందించారు.

సంప్రదాయ ఊరేగింపు

సమ్మక్క, సారలమ్మ జాతర ముగుస్తుండడంతో చివరి రోజు శనివారం మేడారంలో ఆదివాసీలు సంప్రదాయ ఊరేగింపు నిర్వహించారు. వివిధ కోయ జాతుల వారు సుమారు 300 మంది సంప్రదాయ దుస్తులు ధరించి ఉదయం సమ్మక్క గద్దెల వద్దకు చేరుకున్నారు. ఆదివాసీ పద్ధతిలో పూజలు చేశారు. అక్కడి నుంచి డోలు వాయిద్యాలు, డప్పు చప్పుళ్లు, కొమ్ముబూరలతో సంప్రదాయ నృత్యం చేస్తూ ముందుకు సాగారు. శివసత్తులు పూనకాలతో శిగాలూగారు.

ముగిసిన మహాజాతర

అంగరంగ వైభవంగా సాగిన మేడారం మహాజాతర శనివారం ముగిసింది. నలుగురు దేవతల వనప్రవేశంతో నాలుగు రోజుల సంరంభానికి తెరపడింది. భక్తులు తిరుగుబాట పట్టడంతో మేడారంలో గుడారాలన్నీ ఖాళీ అయ్యాయి. జన ఘోషతో హోరెత్తిన జాతర ప్రాంతం తిరిగి నిశ్శబ్దం ఒడిలోకి జారిపోయింది. 'రెండేళ్లకు మళ్లీ వస్తాం తల్లీ.. కరుణించు' అంటూ మొక్కుకుంటూ భావోద్వేగంతో స్వగ్రామాల బాట పట్టారు.



మేడారం వెళ్లే రహదారిపై బారులుదీరిన వాహనాలు

'విధి నిర్వహణలో అలసత్వం తగదు'

బల్మూరు, ఫిబ్రవరి 24 : ఉపాధి హామీ సిబ్బంది విధుల్లో అలసత్వం, రికార్డులు పొంతన లేకుండా ఉన్నాయని డీఆర్‌డీఏ పీడీ చిన్న ఓబులేష్ అన్నారు. శనివారం నిర్వహించిన ఉపాధి హామీ సామాజిక తనిఖీలో భాగంగా మండల కేంద్రంలోని ఉపాధి హామీ భవన ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల వ్యాప్తంగా 23 గ్రామ పంచాయతీల్లో ఈనెల 10 నుంచి 23 వరకు ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులకు సామాజిక తనిఖీ నిర్వహించిన సోషల్ ఆడిట్ సిబ్బంది ఆయా గ్రామాల్లో చేపట్టిన పనులను వివరించారు. అనంతరం పీడీ సిబ్బందికి హెచ్చరికలు చేశారు. కార్యక్రమంలో ఏఈవో అదనపు విజిలెన్స్ అధికారి రాజు, ఏపీడీ శ్రీనివాసులు, సోషల్ ఆడిట్ సూపరింటెండెంట్ నసీరుద్దీన్, ఎంపీడీవో భాస్కర్, ఏపీవో సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ వాహనం చోరీకి యత్నం

- నిందితుడిని పట్టుకున్న డ్రైవర్లు

మానవపాడు, ఫిబ్రవరి 24 : ఓ యువకుడు పెబ్బేరులో తుఫాన్ వాహనాన్ని చోరీ చేసి జాతీయ రహదారిపై దూసుకెళ్లడంతో అనుమానం వచ్చిన తోటి వాహనాల డ్రైవర్లు చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూలు జిల్లా నందికొట్కూరు మండలం శాతనకోట గ్రామానికి చెందిన వెంకటేష్ శనివారం పెబ్బేరులో తుఫాన్ వాహనాన్ని చోరీ చేసి జాతీయ రహదారిపై కర్నూలు వైపు అతివేగంగా దూసుకెళ్లాడు. తోటి వాహనదారులకు అనుమానం వచ్చి జాతీయ రహదారి పుల్లూరు టోల్ ప్లాజా వరకు వెంబడించారు. గమనించిన యువకుడు వాహనాన్ని వెనక్కి తిప్పి హైదరాబాద్ రహదారి వైపు ఉడాయించేందుకు యత్నించాడు. దాంతో హైవేపై ఉన్న తుఫాన్ డ్రైవర్లు వెంటనే మానవపాడులోని డ్రైవర్లకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. మానవపాడు గాంధీ చౌక్ దగ్గర వాహనాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయగా అతివేగంగా వెళ్లడంతో అమరవాయి శివారు వరకు వాహనాలతో డ్రైవర్లు వెంబడించారు. అమరవాయి పొలాల్లో వాహనాన్ని వదిలి యువకుడు పరుగులు తీశాడు. డ్రైవర్లు వెంబడించి పట్టుకుని వివరాలు సేకరించారు. అనంతరం మానవపాడు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ విషయంపై ఎస్ఐ చంద్రకాంత్ మాట్లాడుతూ పెబ్బేరులో వాహనం దొంగిలించడంతో అక్కడి పోలీసులు వచ్చి వాహనాన్ని, సదరు యువకుడిని తీసుకెళ్లారని తెలిపారు.

భక్తురాలి బంగారు గొలుసు చోరీ

గద్వాల, ఫిబ్రవరి 24: గద్వాల పట్టణ సమీపంలోని జములమ్మ అమ్మవారి దర్శనానికి వచ్చిన మహిళ భక్తురాలి మెడలో నుంచి బంగారు గొలుసును చోరీ చేసిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వనపర్తి జిల్లా మదనాపురం మండలం రామన్‌పాడు గ్రామానికి చెందిన క్రిష్ణవేణి పౌర్ణమి సందర్భంగా జములమ్మ దర్శనానికి వచ్చారు. దర్శనం అనంతరం జములమ్మ స్టేజీలో బస్సు ఎక్కుతుండగా మూడు తులాల గొలుసు అపహరణ జరిగినట్లు గుర్తించి వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై పర్వతాలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

వెల్దండ, ఫిబ్రవరి 24 : నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ పోలీస్‌స్టేషన్ సమీపంలో హైదరాబాద్ - శ్రీశైలం ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాన్‌గాట్ తండాకు చెందిన పాండునాయక్‌కు గాయాలయ్యాయి. పాండునాయక్ ద్విచక్ర వాహనంపై వెళుతుండగా హైదరాబాద్ వైపు నుంచి కల్వకుర్తి వైపునకు వెళుతున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొంది. దీంతో పాండునాయక్‌కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు.

శ్రీశైలం మల్లికార్జునుడికి అమరచింత పట్టువస్త్రాలు

- పట్టువస్త్రాల తయారీ కోసం ముడి సరకుకు ప్రత్యేక పూజలు

అమరచింత, ఫిబ్రవరి 24: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలం మల్లికార్జున స్వామికి వనపర్తి జిల్లా అమరచింత నేతన్నలు తయారు చేసిన పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ పట్టు వస్త్రాల తయారీ కోసం నేత కార్మికులు సిద్ధమవుతున్నారు. పట్టువస్త్రాలకు కావలసిన ముడి సరుకుకు శనివారం అమరచింత పట్టణంలోని చౌడేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రతీ ఏడాది మాదిరిగా ఈసారి కూడా అమరచింత నుంచి వస్త్రాల తయారీ కోసం రేషం, పాగడ, అచ్చు పాన్న తదితర ముడి సరుకు తీసుకెళ్లి శ్రీశైలంలోని పద్మశాలి సంఘం సత్రంలో తయారు చేస్తారు. ఇక్కడ నుంచి పట్టణానికి చెందిన నేత కార్మికులు మహంకాళి సత్యనారాయణ, మహంకాళి ఎల్లప్ప, మహంకాళి బాలస్వామి, తిరుమల శ్రీనివాసులు తదితర కార్మికులు శ్రీశైలం వెళ్లి అక్కడే 10రోజుల పాటు ఉండి నేత పనులు పూర్తి చేస్తారు. అనంతరం పట్టు వస్త్రాలను శివరాత్రి పర్వదినం రోజు ఆలయంలోని ప్రధాన అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులకు అందజేస్తారు. పూజా కార్యక్రమంలో దేవరకొండ లచ్చన్న, మహంకాళి శ్రీను, తాటికొండ రమేష్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు విష్ణు, గాజుల వెంకటేష్, పారుపల్లి చింతన్న తదితరులు పాల్గొన్నారు.



అమరచింత చౌడేశ్వరి ఆలయంలో జరిగిన ముడి సరకు పూజలో పాల్గొన్న పద్మశాలీలు

మన్యంకొండకు పోటెత్తిన భక్తులు

- లక్ష్మీవేంకటేశ్వర స్వామికి పూజలు చేసిన ధర్మకర్త
- కోనేరు, కల్యాణకట్ట, క్యూలైన్ల వద్ద భారీ రద్దీ
- భక్తులతో కిటకిటలాడిన మన్యంకొండ
- గోవింద నామస్మరణలో మార్మోగిన ఆలయం
- అర్ధరాత్రి రథోత్సవం

మహబూబ్‌నగర్ రూరల్, ఫిబ్రవరి 24 : తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన మన్యంకొండ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం పౌర్ణమి పురస్కరించుకొని స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఉమ్మడి జిల్లాతో పాటు కర్ణాటకలోని రాయచూరు, యాద్గిర్ ప్రాంతాల నుంచి భక్తులు ఎద్దులబండ్లపై తరలివచ్చి ఇక్కడే శిబిరాలు ఏర్పాటు చేసుకొన్నారు. స్వామివారికి దాసంగాలు సమర్పించి, దర్శనాల కోసం భక్తులు బారులు తీరారు. కొండ దిగువన ప్రధాన రహదారి నుంచి మెట్లమార్గం వరకు, మరోవైపు ఘాట్‌రోడ్డు కమాన్ వరకు ఇరువైపులా రద్దీ ఉండడంతో పోలీసులు భారీ బందోబస్తు నెలకొల్పారు. బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన రథోత్సవం శనివారం అర్ధరాత్రి ప్రారంభమై ఆదివారం తెల్లవారుజాము వరకు కొనసాగింది. ఆ కార్యక్రమం వీక్షించే నిమిత్తం భక్తులు కుటుంబాలతో సహా తరలివచ్చి కొండపైకి చేరుకున్నారు. స్వామి దర్శనానికి భక్తులు లక్ష మంది వరకు తరలి రావడంతో దర్శనానికి ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఉత్సవ కమిటీ వారు ఏర్పాట్లు చేశారు. భక్తులు కల్యాణకట్ట వద్ద తలనీలాలు సమర్పించి, అనంతరం కోనేటిలో స్నానాలు ఆచరించి దైవదర్శనానికి వెళ్లారు. ఆయా ప్రాంతాల్లో భారీగా రద్దీ నెలకొంది.



స్వామివారి దర్శనం కోసం క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు

● భక్తులకు అన్నదానం : బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం లక్ష్మీవేంకటేశ్వరస్వామి ట్రస్ట్ సహకారంతో అన్నదానం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త అళహరి మధుసూదన్‌కుమార్, ఏసీ శ్రీనివాసరాజు, ఎంపీపీ సుధాశ్రీరాఘవేందర్‌గౌడ్, ఏఈవో శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లు నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్‌లు చంద్రకళ, రమ్యాదేవేందర్‌రెడ్డి, ఆలయ ఉత్స కమిటీ సభ్యులు భక్తులకు సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకున్నారు. ఎన్ఎస్ఎస్, రెడ్‌క్రాస్ పాలమూరు సేవా సంస్థ వంటి అనేక స్వచ్ఛంద సంస్థలు వలంటీర్లుగా స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు సేవలు అందించారు. కొండపైన తేరుమైదానం వద్ద, దిగువన ప్రధాన రోడ్డు నుంచి ఘాట్‌రోడ్డు వరకు ఇరువైపులా వెలిసిన దుకాణాల్లో భక్తులు తినుబండారాలను, వస్తు సామగ్రిని కొనుగోలు చేశారు.



క్యూలైన్‌లో భక్తులు

నీటి సంపులో పడి చిన్నారి మృతి



అమ్ములు(ఫైల్)

బిజినేపల్లి, ఫిబ్రవరి 24 : ఆడుకుంటూ వెళ్లి నీటి సంపులో పడి చిన్నారి అమ్ములు(7) మృత్యువాత పడింది. ఈ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం వెల్గొండ కాలనీ సమీపంలోని కొత్తతండాలో చోటు చేసుకుంది. తండావాసులు తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మాజిపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జర్పాల హర్యానాయక్, మనీ దంపతుల కూతురు అమ్ములు శనివారం తండాలోని బంధువుల ఇంటికి వచ్చారు. చిన్నారి అమ్ములు ఇంటి ముందు ఆడుకుంటూ వెళ్లి మూత లేని నీటి సంపులో పడిపోయింది. అమ్ములు కన్పించకపోవడంతో అనుమానం వచ్చి సంపులో చూడగా కన్పించింది. వెంటనే చిన్నారిని బయటకు తీసేలోపే మృతి చెందినట్లు తెలిపారు.

వ్యక్తిపై దాడి, కేసు నమోదు

బల్మూరు, ఫిబ్రవరి 24 : నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూరు మండలం చెన్నారం గ్రామానికి చెందిన కాశన్నపై అతని తమ్ముని భార్య లక్ష్మమ్మ, వారి కుమారుడు సాయితేజ దాడి చేసి గాయపర్చిన ఘటనలో కేసు నమోదు చేసినట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. ఫిర్యాదుదారుడు కాశన్నకు సంబంధించిన వ్యవసాయ పొలంలో మట్టిని ఇతరులకు అమ్ముకుంటున్నాడని మాకు కూడా భాగం ఉందని తరచు లక్ష్మమ్మ కాశన్నను తిడుతుంటే ఆ విషయంలో ఇద్దరూ ఘర్షణ పడి ఫిర్యాదుదారుడైన కాశన్నపై లక్ష్మమ్మ, సాయితేజలు దాడి చేయడంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

కానిస్టేబుల్‌పై దాడి చేసిన ఐదుగురిపై..

నాగర్‌కర్నూల్ క్రైం, ఫిబ్రవరి 24 : కానిస్టేబుల్‌పై దాడి చేసిన ఐదుగురు వ్యక్తులపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. ఎస్సై గోవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల వద్ద శుక్రవారం సాయంత్రం పాలెం గ్రామానికి చెందిన చిన్నపాక బాలస్వామి బైక్‌పై వెళ్తూ మెడికల్ కళాశాల దగ్గర వృద్ధురాలైన తాడూరు మండలం పర్వతాయిపల్లి గ్రామానికి చెందిన అంతమ్మను ఢీకొట్టాడు. ఆమెను పట్టించుకోకుండా వెళ్తున్న క్రమంలో అటుగా వెళ్తున్న కానిస్టేబుల్ చిన్నయ్య ఘటనను గమనించి బైక్‌తో ఢీకొట్టి పోతున్నావ్ అంటూ వారిని నిలదీశాడు. ఈ క్రమంలో బాలస్వామితో పాటు వెళ్తున్న చిన్నపాక శివ, వట్టపు శివ, జుర్రు శ్రీనివాసులు, చామ శ్రీశైలం నువ్వు ఎవరంటూ కానిస్టేబుల్‌పై దాడి చేశారు. ఈ ఘటనపై కానిస్టేబుల్ చిన్నయ్య ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

డీకే అరుణకు రాజకీయ భిక్ష పెట్టిందే కాంగ్రెస్

- పార్టీని విమర్శిస్తే సహించం
- కాంగ్రెస్ అధికార ప్రతినిధి కాల్వ సుజాత



మాట్లాడుతున్న కాంగ్రెస్ అధికార ప్రతినిధి కాల్వ సుజాత

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 24 : డీకే అరుణకు రాజకీయ భిక్షపెట్టింది కాంగ్రెస్ పార్టీయేనని, అది మరిచిపోయి విమర్శలు చేయడం సరికాదని ఆ పార్టీ అధికార ప్రతినిధి కాల్వ సుజాత అన్నారు. కాంగ్రెస్‌పై, రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. మోదీ మళ్లీ ప్రధాని అవుతారని, రాహుల్‌గాంధీకి మోదీని ఎదుర్కొనే సత్తాలేదని, ఆ అర్హత లేదని డీకే అరుణ మాట్లాడటం దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ భిక్షతో టికెట్, మంత్రి పదవి అనుభవించిన మీరు రాహుల్‌గాంధీ అర్హత గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. శనివారం డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణలో బీజేపీకి ఎంపీ స్థానాలు గెలిచే పరిస్థితి లేదని, ఉన్న మూడు సీట్లను కాపాడుకోవడానికి బీఆర్ఎస్‌తో కలిసి ఆ పార్టీ పని చేస్తుందని, ఈ రెండు పార్టీలు ఒకటేనని చెప్పారు. గద్వాలలో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకోసం కాంగ్రెస్‌నే ఓడించిన చరిత్ర మీదన్నారు. బీజేపీ అధికారంలో ఉన్నపుడు కేసీఆర్ అవినీతిపై ఎలాంటి చర్యలు తీసుకోని మీరు ఆ పార్టీతో అంటకాగుతున్న విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికలు కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ మధ్యనే ఉంటుందని, బీఆర్ఎస్ చచ్చిన పాములాంటిదన్నారు. నోటికొచ్చినట్లు కాంగ్రెస్‌ను విమర్శిస్తే సహించేది లేదన్నారు. మోదీ కరోనా వ్యాక్సిన్ కనిపెట్టారని చెప్పడం దురదృష్టకరమని, ఉన్నపళంగా లాక్‌డౌన్ విధిస్తే లక్షలమంది కార్మికులు వారి గ్రామాలకు వెళ్లలేక ఎన్ని ఇబ్బందులు పడ్డామో అందరూ చూశారని అన్నారు. జీఎస్టీలో కేంద్రం రాష్ట్రం వాటా ఇవ్వకుండా ఆ నిధులు వాడుకుంటుందన్నారు. కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి వస్తుందన్న భయంతో బీఆర్ఎస్‌తో ములాఖత్ అవుతున్నారని పేర్కొన్నారు. టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్‌అక్తర్, సాయిబాబ, లింగంనాయక్, అవేజ్ ఉన్నారు.

అమలు కాని హామీలతో రాష్ట్రం అధోగతి

- టీఆర్ఎస్ పేరు మార్చినప్పుడే రూపురేఖలు లేకుండా పోయింది
- శాసనమండలి సభ్యుడు ఏవీఎన్‌రెడ్డి
- దళిత గిరిజన కుటుంబాలకు అండగా కేంద్ర సర్కార్
- ఖిల్లాను పర్యాటక కేంద్రంగా మారుస్తాం
- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శ్రుతి



వనపర్తి : కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఏవీఎన్‌రెడ్డి



ఖిల్లాఘణపురంలో బీజేపీ విజయ సంకల్ప యాత్ర

వనపర్తి టౌన్/ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 24: తెలంగాణలో అమలుకాని హామీలతో రాష్ట్రాన్ని అధోగతి పట్టించారని శాసనమండలి సభ్యుడు ఏవీఎన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో బీజేపీ నాయకులు చేపట్టిన విజయ సంకల్ప యాత్ర శనివారం వనపర్తి జిల్లా కేంద్రానికి చేరుకున్నది. ఈ సందర్భంగా రాజీవ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఏ పథకాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు చెప్పకుండా తమ ఖాతాలోకి వేసుకుంటూ మోసం చేస్తున్నాయని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలను ప్రకటించి ధనికంగా ఉన్న రాష్ట్రాన్ని దివాలా తీసేలా చేశాయని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా, ఉపాధి ఉత్పాదన సద్దుపెట్టకుండా ప్రజలు కట్టిన పన్నుల రూపంలో వచ్చిన డబ్బును విచ్చల విడిగా ఖర్చు చేశాయని అన్నారు. అలాంటి బీఆర్ఎస్ పార్టీ పేరు మార్చుకున్నప్పుడే రాష్ట్రంలో రూపులేకుండా పోయిందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల తరువాత ఆ పార్టీ పూర్తిగా కనుమరుగవడం ఖాయమన్నారు. అదేవిధంగా కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలనే కొనసాగించేలా తప్పుడు హామీలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేసిందన్నారు. కానీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గడిచిన 10 సంవత్సరాలుగా దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ బీజేపీ అభ్యర్థులను అధిక మెజారిటీతో, అధిక స్థానాల్లో గెలిపించాలని కోరారు.

దేశ భద్రత ప్రధాని మోదీకే సాధ్యం

విజయ సంకల్ప యాత్ర ఖిల్లాఘణపురం మండలానికి చేరుకున్న సందర్భంగా తిరుమలాయపల్లి వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షుడు నారాయణ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ తీశారు. బీజేపీ నాయకులు, డప్పు కళా కారుల వాయిద్యాల మధ్య బంజారా మహిళల నృత్యాలతో జై శ్రీరామ్ నినాదాలతో ఘనస్వాగతం పలికారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శ్రుతి మాట్లాడుతూ.. దేశ భద్రత ప్రధాని నరేంద్రమోదీకే సాధ్యమని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పది సంవత్సరాలలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల విజయాలను వివరించారు. దళిత గిరిజన కుటుంబాలకు కేంద్ర సర్కారు అండగా నిలిచిందని గుర్తు చేశారు. రైతులకు సబ్సిడీపై ఎరువులు అందించడంతో పాటు ప్రతీ రైతుకు రూ.6వేలు, కిసాన్ సమ్మాన్ నిధిని అందజేసినట్లు తెలిపారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడడానికి ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టారని, ఉజ్వల పథకంతో ప్రతీ నిరుపేద కుటుంబ మహిళకు గ్యాస్ సిలిండర్ ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం 25 సంవత్సరాలుగా పోరాడుతున్న ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగకు మోదీ మద్దతు తెలిపి దళిత పక్షపాతిగా మారారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం తొమ్మిదిన్నర లక్షల కోట్ల రూపాయల సాయాన్ని అందించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. 530 కోట్ల రూపాయలతో వనపర్తి నియోజక వర్గానికి రైలుమార్గాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మోదీకి మద్ధతుగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానంలో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఖిల్లాఘణపురం మండల కేంద్రాన్ని పర్యాటక కేంద్రంగా మార్పు చేయడానికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నారాయణ, విజయ సంకల్పయాత్ర ఇన్‌చార్జి శ్రీవర్ధన్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు నవీన్ రెడ్డి, బీజేపీ నాయకులు అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, అనుజ్ఞారెడ్డి, బుచ్చిబాబు గౌడ్, రామ్‌రెడ్డి, విక్రమ్, ఆశన్న , శివశంకర్, వెంకటేష్, సత్యనారాయణ, గోపి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు తదితరులు ఉన్నారు.

సూర్యప్రభ వాహనంపై వేంకటేశ్వరుడు



ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 24: మండలంలోని గట్టుకాడిపల్లి అంజనగిరి క్షేత్రంలో వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం ఉదయం ఆలయంలో వేంకటేశ్వర స్వామి సూర్యప్రభ వాహనంపై ఊరేగారు. స్వామి వారికి అభిషేకాలు చేసిన అనంతరం సాయంకాలం చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో ముఖ్య ఘట్టమైన రథోత్సవం నేడు రాత్రి 12 గంటలకు నిర్వహించడానికి ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రథోత్సవం కార్యక్రమాన్ని తిలకించడానికి ఉమ్మడి జిల్లాలోని పరిసర గ్రామాల ప్రజలు వేలాదిగా తరలిరానున్నారు.

కేంద్ర ప్రభుత్వం తీరును ఖండించాలి



వ్యవసాయ కూలీలు, రైతులతో మాట్లాడుతున్న రాజు

ఆత్మకూరు, ఫిబ్రవరి 24: రైతులపై నరేంద్రమోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ధమనకాండను వ్యతిరేకించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు డిమాండ్ చేశారు. మండలంలోని మూలమల్ల, గుంటుపల్లి గ్రామాలలో వ్యవసాయ కూలీలను కలుసుకుని ఆయన మాట్లాడారు. ఢిల్లీ రైతులకు సంఘీభావంగా నిరసన తెలపాలని సూచించారు. ఢిల్లీ సరిహద్దు ప్రాంతంలో రైతులు పెద్ద ఎత్తున నిరసనలు చేస్తుంటే నరేంద్రమోదీ ప్రభుత్వం రైతుల నిరసనను అనగదొక్కేందుకే ప్రయత్నం చేస్తోందని పేర్కొన్నారు. శాంతియుతంగా తమ హక్కుల కోసం పోరాటం చేస్తుంటే వారిని ఢిల్లీ సరిహద్దుల్లోకి రాకుండా ఇనుప కంచెలు వేసి నియంత పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇది వరకు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తు స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలి. లేనిపక్షంలో దేశవ్యాప్త ఉద్యమాలకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో మూలమల్ల గుంటిపల్లి గ్రామాల వ్యవసాయ కూలీలు, రైతులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులతో మర్యాదగా మెలగాలి



ఎస్పీకి మొక్కను అందిస్తున్న ఎస్ఐ రామరాజు

వనపర్తి క్రైం, ఫిబ్రవరి 24: ఫిర్యాదుదారులతో పోలీస్ సిబ్బంది మర్యాదపూర్వ కంగా మెలగాలని ఎస్పీ రక్షిత కే మూర్తి అన్నారు. పట్టణ రెండో ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన రామరాజు శనివారం పోలీస్ కార్యాలయంలో ఎస్పీని కలిశారు. సాధారణ బదిలీలలో భాగంగా జిల్లా ఎలక్షన్ సెల్ ఇన్‌చార్జి ఎస్ఐగా ఉన్న రామరాజు పట్టణ రెండో ఎస్ఐగా బదిలీ అయ్యారు. అనంతరం ఎస్ఐకి ఎస్పీ పలు సూచనలు చేశారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

వనపర్తి రూరల్, ఫిబ్రవరి 24: మండలంలోని చిట్యాల ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు బహుమతుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గణేష్, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్లలో..

వీపనగండ్ల :మండలంలోని తూముకుంట పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. పాఠ్యాంశాల బోధనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రశాంతంగా టీసీసీ పరీక్షలు

వనపర్తి రూరల్, ఫిబ్రవరి 24: వనపర్తి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం టీసీసీ(టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు) పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. జిల్లాలో లోయర్ గ్రేడ్ టీసీసీ పరీక్షలకు 235 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 146 మంది హాజరయ్యారు. హయ్యర్ గ్రేడ్ పరీక్షకు 51 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 37 మంది హాజరయ్యారు. లోయర్ పరీక్షలు ఉదయం, హయ్యర్ పరీక్షలు మధ్యాహ్నం నిర్వహించారు. పరీక్షలను ఎప్పటికప్పుడు పాఠశాల హెచ్ఎం ఉమాదేవి పర్యవేక్షణ చేశారు.

భక్తిశ్రద్ధలతో పౌర్ణమి పూజలు



శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

కొత్తకోట, ఫిబ్రవరి 24 : మండలంలోని శివాలయాల్లో శనివారం మాఘ పౌర్ణమి పూజలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. పట్టణంలోని అంబా భవాని, పాత శివాలయం, భక్త మార్కండేయ స్వామి ఆలయాలతో పాటు కానాయపల్లి, పామాపురం గ్రామాల శివారులోని కోటిలింగేశ్వర స్వామి, రామేశ్వరస్వామి దేవాలయాలోని శివలింగాలకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కోటిలింగేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణోత్సవం కనుల పండువగా నిర్వహించా రు. పూజల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ ప్రధాన కార్యదర్శి శేఖరయ్య అన్నదానం చేశారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

మదనాపురం, ఫిబ్రవరి 24: పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి భవాని అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలకు పల్స్ పోలియోపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే నెల 3వ తేదీన చేపట్టే పల్స్ పోలియో కార్యక్రమం మూడు రోజుల పాటు ఉంటుందని, అప్పుడే పుట్టిన శిశువు నుంచి అయిదు సంవత్సరాల లోపు చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు వేయాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ప్రమీల, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆల

కొత్తకోట, ఫిబ్రవరి 24 : పట్టణానికి చెందిన కటిక పవన్ కుమార్ శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పవన్‌కుమార్ పార్థీవదేహంపై పూలమాల ఉంచి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు. సంతాపం తెలిపిన వారిలో జడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, విశ్వేశ్వర్, చెన్నకేశవరెడ్డి, బాబురెడ్డి, అయ్యన్న, గాడీల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారెడ్డికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే

వనపర్తిటౌన్, ఫిబ్రవరి 24: ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం ఒక ప్రకటనలో అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడిగా పేరుగాంచిన చిన్నారెడ్డికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి క్యాబినెట్ హోదాతో కూడిన సముచిత స్థానాన్ని కల్పించి గౌరవించారని పేర్కొన్నారు. చిన్నారెడ్డి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా నియామకం కావడం నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో తోడ్పాటునిస్తుందని ఆశభావం వ్యకం చేశారు.

ప్రేమ పేరుతో మోసం చేసిన యువకుడి అరెస్టు

ఆత్మకూరు, ఫిబ్రవరి 24: ప్రేమ పేరుతో మోసం చేసిన యువకుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆత్మకూరు ఎస్ఐ నరేందర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆత్మకూరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికను అదే గ్రామానికి చెందిన యువకుడు మాయ మాటలు చెప్పి అపహరించాడు. ఈ విషయమై ఈ నెల 22న యువతి తండ్రి ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని శనివారం యువకుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. న్యాయమూర్తి ఆ యువకుడికి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించినట్లు తెలిపారు.

ఎన్నికల విధులు బాధ్యతగా నిర్వర్తించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నోడల్ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, ఫిబ్రవరి 24: పార్లమెంట్ ఎన్నికల విధులను నోడల్ అధికారులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికల సంసిద్ధతపై నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ మాట్లాడుతూ నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన విధులను, బాధ్యతలను ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్వర్తించాలన్నారు. ప్రతీ ఒక్క అధికారి ఎన్నికలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం జారీ చేసి మార్గదర్శకాలను చదవాలని సూచించారు. ఎన్నికల విధులు సక్రమంగా పూర్తి చేసేందుకు నోడల్ అధికారులు అవసరమైన సిబ్బందిని ముందుగానే ఎంపిక చేసుకుని వారికి సరైన శిక్షణ ఇవ్వాలని తెలియజేశారు. ఎన్నికల విధుల్లో అధికారులు పక్షపాతం, నిర్లక్ష్యం లేకుండా పని చేయాలని ఆదేశించారు. వచ్చే వారంరోజుల్లో సెక్టర్ అధికారులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఎన్నికల సమయంలో పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి సమస్యలు లేకుండా చూడాలని ఆయన తెలిపారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. ఈవీఎంల తరలింపు, అదే విధంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే సెక్టర్ అధికారులకు వాహనాల కేటాయింపు, పోలింగ్ సిబ్బందికి కావలసిన వాహనాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. జీపీఎస్ ట్రాకింగ్ మానిటరింగ్ వాహనాలు కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహించడం, బాధ్యతారహితంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో పద్మావతి, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

- వసతి గృహ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్

వనపర్తి రూరల్, ఫిబ్రవరి 24: వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో వందశాత ఉత్తీర్ణత సాధించేలా వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వసతి గృహ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం ఉదయం వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రత్యేక తరగతులకు గైర్హాజరవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి హాజరు శాతం తగ్గకుండా చూడాలని వసతి గృహ సంక్షేమ అధికారికి సూచించారు. విద్యార్థులు ఏఏ సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ.. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అంతకుముందు వసతి గృహ పరిసర ప్రాంతాలు వంటగది రికార్డులను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు వండిన వంటలను రుచి చూశారు. విద్యార్థులు భోజనానికి ముందు తరువాత చేతులు సబ్బుతో కడుకోవాలని అన్నారు. మెనూ ప్రకారంగా నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఆంజనేయులు వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి మునిసిపల్ కమిషనర్‌గా పూర్ణచందర్



బాధ్యతలు చేపట్టిన కమిషనర్‌ను సన్మానిస్తున్న మునిసిపల్ పాలకవర్గ సభ్యులు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 24: వనపర్తి మునిసిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న విక్రమసింహారెడ్డి బదిలీపై వెళ్లిపోయారు. నాటి నుంచి వనపర్తి నూతన కమిషనర్ ఎవరన్న దానిపై అనేక అంశాలు తెరపైకి వచ్చాయి. మొదటగా భాస్కర్‌రెడ్డి, అనంతరం సుదర్శన్, నిరంజన్ పేర్లు కూడా వినిపించాయి. వారు వనపర్తిలో విధులు నిర్వహించడానికి విముఖత వ్యక్తం చేయడంతో చివరగా మిర్యాలగూడ మునిసిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న షైన పూర్ణచందర్‌ను వనపర్తి కమిషనర్‌గా నియమిస్తూ పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఎట్టకేలకు ఆయన శనివారం విధుల్లో చేరారు. ఇదిలా ఉండగా వనపర్తి మునిసిపాలిటీలో దాదాపు ఎనిమిది సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఏఈ (అసిస్టెంట్ ఇంజనీర్) భాస్కర్ జడ్చర్ల మునిసిపాలిటీకి బదిలీపై వెళ్లారు. దీంతో శనివారం కొత్తగా కమిషనర్ బాధ్యతలు స్వీకరించిన షైన పూర్ణచందర్, బదిలీపై వెళుతున్న ఏఈ భాస్కర్‌లను చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్లు నూతన కమిషనర్‌ను సన్మానించి, ఏఈ భాస్కర్‌కు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్ పూర్ణచందర్ మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి వార్డులను శుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తా. వనపర్తి జిల్లా కేంద్రం కావడంతో ప్రధాన కూడళ్లు ఆకట్టుకునేలా అభివృద్ధి చేయిస్తా.. పార్కుల అభివృద్ధి, గ్రీన్ జోన్‌గా మార్చేందుకు పాలక వర్గ సభ్యులతో పాటు అధికారుల సహకారం తీసుకుంటా.. పెండింగ్‌లో ఉన్న పన్నుల వసూలుపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి లక్ష్యాన్ని చేరుకునేలా ప్రణాళికలు రూపొందిస్తానని తెలిపారు.

మెరుగైన సమాజం కోసం చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా ప్రధాన న్యాయాధికారి సునీత



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి సునీత

వనపర్తి రూరల్, ఫిబ్రవరి 24: ప్రతీ ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉంటేనే మెరుగైన సమాజం ఏర్పడుతుందని జిల్లా ప్రధాన న్యాయాధికారి, లోక్‌అదాలత్ సంస్థ చైర్మన్ సునీత అన్నారు. శనివారం మండలంలోని అచ్యుతాపురం లో లోక్‌అదాలత్ సంస్థ ఆధ్వర్యంలో పేదరిక నిర్మూలనలో ప్రభుత్వ పథకాల పాత్ర అనే అంశంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా చట్టాలు, మోటార్ వెహికల్ చట్టాలు, జీవిత, క్రిమినల్ తగాదాలు వంటి చట్టాల గురించి వివరించా రు. ప్రజలు తమ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకునేందుకు సేవాధికార సంస్థ అనుసంధాన కర్తగా వ్యవహరిస్తుందని అన్నారు. చట్టపరిధిలో జీవిస్తున్న ప్రజలంతా తమ కార్య కలాపాలను చట్టపరిధిలోనే కొనసాగించాలని సూచించారు. గ్రామాలలో ఉచిత న్యాయ సహాయ కేంద్రాల ద్వారా తమకు అవసరమయ్యే న్యాయ సలహాలు సూచనలు పొందాలని అన్నారు. లోక్ అదాలత్ సంస్థ సేవలను సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. అనంతరం గ్రామ పంచా యతీ కార్యాలయంలో ఉచిత సహాయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సదస్సులలో న్యాయాధికారులు రజిని, రవికుమార్, శ్రీలత, న్యాయవాదులు బాలయ్య, శ్రీనివాసాచారి, కృష్ణయ్య, శ్రీదేవి, రఘు, నరేంద్రబాబు, తిరుపతయ్య, కృష్ణ, రూరల్ ఎస్ఐ జలంధర్‌రెడ్డి, ఎంపీడీవో సుదర్శన్, మాజీ సర్పంచ్ శారదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు మోతాదుకు మించి వాడొద్దు

- వ్యవసాయ నిపుణుడు ఎంవైఎస్ మూర్తి

పెద్దమందడి, ఫిబ్రవరి 24:వ్యవసాయంలో నాణ్యమైన అధిక దిగుబడి సాధించాలంటే ఎరువుల ప్రాముఖ్యత చాలా ఉందని, ఎరువులు మోతాదుకు మించి వాడకూడదని వ్యవసాయ నిపుణుడు ఎంవైఎస్ మూర్తి అన్నారు. శనివారం మోజర్లలోని ఉద్యాన కళాశాలలో నిర్వహించిన ఫర్టిలైజర్ ఓరియంటేషన్ కార్యక్రమానికి ఉద్యాన వర్సిటీ డీన్ డాక్టర్ ఎం.రాజశేఖర్, ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సౌత్ రీజియన్ హెడ్ ఎంవై ఎస్ మూర్తి, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య, సాయిల్ సైన్స్ నిపుణులు డాక్టర్ జి.పద్మజ హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్సిటీ డీన్ డాక్టర్ ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ నిర్దేశించిన పంటకు సరైన మోతాదులో రసాయన ఎరువులు వాడినప్పటికీ నాణ్యతలో.. దిగుబడిలో ప్రపంచానికే ఇజ్రాయిల్ పాఠాలు నేర్పుతోందని అన్నారు. ఇజ్రాయిల్ పద్ధతులను భారతదేశంలో కూడా అవలంబించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సేంద్రియ ఎరువులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, ఆ మేరకు ఉత్పత్తిని పెంచాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. విశ్వ విద్యాలయాల్లో విద్యార్థులకు వీటిపై అవగాహన కల్పిస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు డాక్టర్ పూర్ణిమ మిశ్రా, డాక్టర్ షహనాజ్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ గౌతమి, డాక్టర్ విద్య, డాక్టర్ శ్రీనివాస్, విద్యార్థులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

ధార్మిక యోధుడు సంత్ రవిదాస్

- ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్



సంత్ రవిదాస్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న టీజేఏసీ నాయకులు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 24 : సమ సమాజ నిర్మాణం కోసం, సమాజ హితం కోసం దేశంలో కుల, మత, వర్గ, ప్రాంత వివక్ష లేకుండా మనుషులంతా సమానమనే భక్తి ఉద్యమాన్ని నడిపించిన మహానుభావుడు సంత్ రవిదాస్ అని ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని హరిజనవాడ కర్రెమ్మ గుడి ముందు టీజేఏసీ నాయకులు సంత్ రవిదాస్ మహారాజ్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంటరానితనం, అసమానతలపై సాత్విక భక్తి బోధనల ద్వారా అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప ధార్మిక యోధుడు సంత్ రవిదాస్ అని అన్నారు. కార్యక్రమంలో టీజేఏసీ నాయకులు నాయికంటి నరసింహశర్మ, గంధం నాగరాజు, గంధం గట్టయ్య, మాజీ కౌన్సిలర్ కొండయ్య, డీఎస్పీ నాయకుడు బంకలి ఆంజనేయులు, కాలనీ వాసులు గోర్ల మన్నెం, గంధం ప్రభాకర్, ద్యారపోగు మన్నెం, గంధం శ్రీను, ద్యారపోగు సురేందర్, కొమ్ము నరసింహ, కొమ్ము చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన

పాన్‌గల్, ఫిబ్రవరి 24: మండలంలోని వెంగళాయిపల్లిలో ఉపాధి హామీ కూలీలకు శనివారం మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ నరేందర్ బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. మైనర్‌లను పనిలో పెట్టుకుంటే చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలు చేసినా.. ప్రోత్సహించినా చట్టరిత్యా శిక్షార్హులు అవుతారని తెలిపారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నాగిరెడ్డి, ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం ఇవ్వాలని మిషన్ భగీరథ కార్మికుల నిరసన

అమరచింత, ఫిబ్రవరి 24: కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం మిషన్ భగీరథ కార్మికులు అమరచింత పంప్‌హౌజ్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో తమ కుటుంబ పోషణ భారంగా మారుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తమకు నెలకు రూ.10వేలు జీతం ఇస్తుండడంతో అందులో రూ.3,500 ట్రావెలింగ్, ఫోన్ ఛార్జీలకు సరిపోతోందని మిగిలిన రూ.6,500తో తమ కుటుంబం ఎలా బతకాలని వారు ప్రశ్నించారు. కనీస వేతనం తమకు రూ.26వేలు ఇవ్వాలని, జీవో 64 అమలు చేసి కార్మికులపై అధికారులు, ఏజెన్సీ వాళ్ల వే ధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు రఘు, సత్యారెడ్డి, అశోక్, దేవదాస్, స్వామి, దేవరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ముస్లిం ఖురాన్ పఠనం చేయాలి



మదర్సా వార్షికోత్సవంలో ప్రసంగిస్తున్న మౌలానా అమీరుల్లాఖాన్

ఆత్మకూరు, ఫిబ్రవరి 24: ప్రపంచ మానవాళికి ఖురాన్ మార్గదర్శకమని, ప్రతీ ముస్లిం ఖురాన్ పఠనం చేయాలని హజరత్ మౌలానా అమీరుల్లాఖాన్ అన్నారు. పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన మక్తబ్ మదర్స జియావుల్ ఖురాన్ అరబ్బీ పాఠశాల వార్షికోత్సవానికి ఆయన హాజరై మాట్లాడారు. మహమ్మద్ ప్రవక్త సూక్తులను పాటించాలని, తల్లిదండ్రులను గౌరవించాలని, ప్రతినిత్యం ఐదుసార్లు నమాజ్ ఆచరించాలని సూచించారు. అలాగే దానధర్మాలు చేయాలని, ప్రతీ ఒక్కరితో మర్యాదపూర్వకంగా మెలగాలని సూచించారు. అనంతరం దివ్య ఖురాన్ పఠనం చేస్తున్న విద్యార్థులను సన్మానించి ప్రపంచ శాంతి కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఫక్రుద్దీన్, ముక్తాదీర్, రఫీయుద్దీన్ మౌలానా, అబ్దుల్ తదితరులు ఉన్నారు.

ముంపు బాధితుల అర్ధనగ్న ప్రదర్శన

రేవల్లి, ఫిబ్రవరి 24: ముంపు బాధితులు కొన్ని రోజుల నుంచి దీక్ష చేస్తున్నా అధికారులు స్పందించడం లేదని శనివారం అర్ధనగ్నంగా దీక్ష చేపట్టారు. 36 నెలల నుంచి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా మాకు పునరావాసం డబ్బులు, కొత్త గ్రామంలో ఇళ్ల స్థలాలు ఇవ్వడం లేదని వారు వాపోయారు. ఈ దీక్షలో సుకుమార్‌రెడ్డి, నల్లబోతుల సాంబశివుడు ఉన్నారు.